టెండర్ నెం. 2 | దరఖాస్తు వెల రు.250/-

ఓం సాయి | శ్రీ సాయి | జయజయసాయి

# శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్

(రిజిష్టర్ నెం. 646/92)
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ – 500 060
ఫోన్ నెం: 040-24066566; ఫ్యాక్స్ నెం. 040 – 24166566
www.saisansthan.in

## ఆవు పాల సరఫరా కొరకు టెండర్ దరఖాస్తు.

శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, దిల్‌సుఖ్‌నగర్, వారికి అవసరమగు వివిధ డైరీ ఫామ్స్‌ల నుండి ఆవు పాల సరఫరా చేయుటకు ఆసక్తి గల హోల్‌సెల్ మరియు రిటైల్ వర్తకదారుల నుండి సీల్డ్ టెండర్లు కోరడమైనది. ఆసక్తి గల ఏజన్సీలు సంస్థాన్ P.R.O కార్యాలయములో రూ.250/- చెల్లించి దరఖాస్తు, మరియు నియమ నిబంధనల వివరములు పొందవచ్చు మరియు టెండరు ఫారములను ***సంస్థాన్ వెబ్ సైట్*** www.saisansthan.in నుండి కూడా పొందవచ్చును. అట్టి టెండరు ధరఖాస్తుకి రూ|| 250/-లు అదనంగా చెల్లించవలెను. పూర్తి చేసిన టెండరు దరఖాస్తులను సీల్ట్ కవరులో తేది: 30.03.2019 సా||.04:00 గంటల లోపు సంస్థాన్ P.R.O కార్యాలయము నందు టెండర్ బాక్స్‌లో వేయవలెను. అదే రోజు అనగా తేది. 30.03.2019 శనివారము సా||.5:30ని||లకు టెండర్లు తెరవబడును. ఈ టెండర్లు, ఈ క్రింది నియమ నిబంధనలు లోబడి సమర్పించవలెను.

## నియమ నిబంధనలు

1. సంస్థాన్ ట్రస్ట్ వారు పంపిణీ చేసిన ఫారములలో, దరఖాస్తు పూర్తి చేసి, కోరిన ఇతర పత్రములు జతచేసి సీల్డు కవర్‌లో ఈ టెండర్ దాఖలు చేయవలెను.
2. ఆవు పాలు తేది. 01.04.2019 నుండి తేది. 31.03.2020 ఒక సంవత్సర కాలము వరకు (12 నెలలు) ఫిక్స్‌డ్ ధరపై సరఫరా చేయవలెను.
3. ఆవు పాల సరఫరాను ప్రతి రోజు ఉ||. 5:00గం||ల లోపు 8 లీటర్ల వరకు సరఫరా చేయవలసివుంటుంది. మరియు పర్వదిన రోజుల్లో ఎక్కువగా సరఫరా చేయవలసివుంటుంది.
4. ఆవు పాల సరఫరాకు పేర్కొంటున్న MRP ధర తెలంగాణ ప్రభుత్వ డైరీఫామ్స్‌ల ధర కన్న అధికంగా ఉండరాదు.

5. కోరిన నాణ్యత ప్రమాణము మరియు తగిన ప్రమాణములలో లేని యెడల, లేక ఏదైనా ఇతర కారణముల వలన ఆవు పాల సరఫరాను తిరస్కరించినచో, సరఫరాదారులు తమ స్వంత ఖర్చుతో సమాచారము తెలిపిన 2 గంటలలోపు తమ పంపిణీని వెనుకకు తీసుకొని వెళ్ళవలెను. లేనిచో అట్టి పంపిణీకి సంస్థాన్ ట్రస్ట్ ఎటువంటి బాధ్యత వహించదు.
6. ఆవు పాల సరఫరాదారులు, డైరీఫామ్స్‌ల ధరలకు (MRP) తమ ధరను తక్కువ శాతముతో కోట్ చేయవలెను.
7. సరఫరాదారులు, కోట్ చేస్తున్న ఆవు పాల ధర, సంస్థాన్ ట్రస్ట్ దిల్‌సుఖ్‌నగర్ వద్దకు సరఫరా, హమాలి, ట్యాక్స్‌లు, బ్యాంక్ ఛార్జిలు మరియు ఇతర ఏదైనా ఖర్చులు మొత్తం కలుపుకొని ఉండాలి. ఒకసారి పేర్కొనబడిన శాతము కాల పరిమితి పూర్తి అయ్యేంతవరకూ ఎటువంటి పరిస్థితులోను మార్చబడదు.
8. ఆవు పాలు సరఫరా అయిన సమయములో ఖచ్చితంగా నాణ్యాత మరియు లీటర్‌లను సరి చూసుకొని, పాలు అందినట్టుగా ప్రతి రోజు ట్రస్ట్ అధీకృత సిబ్బంది నుండి తగిన రశీదు (DC) పొందవలెను. అత్యవసర సమయములలో నాణ్యాత 3 గంటలలోపు తెలిపే అధికారం సంస్థాన్ ట్రస్ట్‌కు కలిగి ఉంటుంది.
9. సంస్థాన్ ట్రస్ట్ వారు ఆవు పాలు ముట్టినట్టుగా ఇచ్చిన రశీదు (DC) తో నిర్దేశించిన నిర్ణీత బిల్లును సంస్థాన్ ట్రస్ట్ వారికి ఇచ్చిన 10 పనిదినములలో, వారికి చెల్లించవలసిన మొత్తము అకౌంట్ పేయి చెక్కు లేదా NEFT/RTGS లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా సంస్థ పేరుమీద పైకము మొత్తము చెల్లించబడుతుంది.
10. సంస్థాన్ ట్రస్ట్ వారిచే చెల్లింపులకు ఇన్‌కమ్‌ట్యాక్స్ వారి నిబంధనల ప్రకారము T.D.S మినహాయించబడుతుంది.
11. ఆవు పాల సరఫరా దారులు తమకు నిర్దేశించిన సమయము లోపల నిర్దేశించిన ప్రమాణముతో సరఫరా చేయనిచో, సరఫరా మొత్తం ధరలో 10% ధరను అపరాధ రుసుంగా మినహాయించబడుతుంది.
12. ఆవు పాల సరఫరా నిర్దేశించిన ప్రతి రోజుకి నిర్దేశించిన ప్రమాణములతో పాల సరఫరా చేయలేకపోయినచో సరఫరా సంస్థవారి కాంట్రాక్టును ఎటువంటి నోటీసు లేకుండా రద్దుచేసె అధికారం, ట్రస్ట్ బోర్డుకు ఉంటుంది. అటువంటి సందర్భములో వారి EMDను స్వాదీన పరుచుకొనుటకు మరియు కనిష్టంగా 3 సంవత్సరాలు సంస్థాన్ ట్రస్ట్‌కు ఎటువంటి సరఫరా చేయకుండా నిరోధించుటకు సంస్థాన్ ట్రస్ట్ అధికారము కలిగి ఉంటుంది.

13. సంస్థాన్ ట్రస్ట్ వారు, ఆవు పాల సరఫరా సమయము, నాణ్యతలో మరియు ఏదేనా ఇతర చట్ట విరుద్ధమైన విషయములలో పాల సరఫరాదారు పాల్గొన్నచో, కాల పరిమితితో సంబంధం లేకుండా సరఫరా సంస్థను తొలగించే సర్వ అధికారములు కలిగియున్నారు. అట్టి సందర్భములలో EMDసొమ్మును తిరిగి ఇవ్వబడదు మరియు పాల సరఫరాదారుని యొక్క ఎటువంటి ఆక్షేపణలు అంగీకరించబడవు.

14. ఆవు పాల సరఫరా మరియు నాణ్యత విషయములలో ఎటువంటి రకమైన నిబంధననైనా విధించే హక్కు సంస్థాన్ ట్రస్ట్‌కు కలిగి ఉంటుంది.

15. సంస్థాన్ ట్రస్ట్‌తో చేయబడు లావాదేవీలు లిఖిత పూర్వకంగా చేయవలెను. మౌఖిక ప్రతిపాదనలు చెల్లుబాటు కావు.

16. టెండర్లను ఎటువంటి కారణం చూపకుండా రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు సంస్థాన్ ట్రస్ట్ వారికి పూర్తి అధికారము కలదు.

17. టెండర్‌లో పాల్గొనదలచిన సంస్థలు నిర్ణీత నమూనాతోపాటు E.M.D రూ॥ **5,000/-** (ఐదు వేలు రూపాయలు మాత్రమే) డిమాండ్ డ్రాఫ్ట్ ఏదెనా జాతీయ బ్యాంక్ నుండి ***శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్*** వారి పేరున పొంది జతపరచవలెను.

18. అంతర్జాలము (Internet) ద్వారా డౌన్‌లోడ్ చేసిన దరఖాస్తుల రుసుం కొరకు రూ॥ **250/-** (రూపాయలు రెండు వందల యాభై మాత్రమే) ల D.D ని (తిరిగి చెల్లించబడదు) ఏదైనా జాతీయ బ్యాంక్ ద్వారా ***శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్*** వారి పేరున పొంది దరఖాస్తుతో జతపరచవలసి ఉంటుంది.

19. నిర్దేశించిన సమయము తర్వాత వచ్చిన దరఖాస్తులు ఎటువంటి పరిస్థితులలోను ఆమోదింపబడవు.

20. ఆమోదము పొందిన టెండర్ సంస్థ యొక్క EMD మొత్తం తప్ప మిగిలిన టెండర్‌దారు EMDని టెండర్ తెరచిన 15 రోజులలో తిరిగి A/c Payee చెక్కు ద్వారా లేదా NEFT/RTGS లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా టెండర్ దాఖలు చేసిన సంస్థ పేరు మీద తిరిగి చెల్లింపబడుతుంది. ఆమోదము పొందిన టెండరుదారు యొక్క EMD ని సరఫరా కాలపరిమితి పూర్తి అయ్యేంతవరకు సంస్థాన్ యందు EMD డిపాజిట్‌గా ఉంచబడుతుంది.

21. టెండర్ ఖాయపరచిన తర్వాత నిర్ణీత నమూనా పత్రములో కమిటీ విధించే నిబంధనలకు బద్ధుడై ఆవు పాల సరఫరా చేయగలమని సంస్థ హామీ పత్రము వ్రాసి ఇవ్వవలెను.

22. టెండర్ దారుని యొక్క ఆవు పాల సరఫరా, సంతృప్తికరంగా ఉన్నచో ఆమోదింపబడిన నియమ నిబందనలకు అనుసరించి టెండర్ యొక్క కాలపరిమితి పొడిగింపునకు అవకాశము ట్రస్ట్‌బోర్డు కలిగి ఉంటుంది. అటువంటి సమయములో ఇరుపక్షాల ఆమోదమును వ్రాతపూర్వకముగా చేసుకొనవలెను.

23. శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ధర్మకర్తలు, సిబ్బందితో ఎటువంటి లావాదేవీలు కలిగి వున్న వ్యక్తులు, లేదా రక్తసంబంధికులు ఈ టెండరు దాఖలు చేయుటకు అనర్హులు.

24. టెండరు ధరఖాస్తు పై ఎటువంటి కొట్టివేతలు లేదా దిద్దుబాట్లు ఉండరాదు. టెండరు దారులు కేవలం నలుపురంగు బాల్‌పెన్‌ను మాత్రమే ఉపయోగించవలెను.

25. గతంలో సంస్థాన్ టెండర్‌లో అనుమతి పొందిన రిటైల్ వర్తకదారులు/వివిధ సంస్థలు/ఏజన్సీలు- సరుకుల సరఫరాలలో/సేవలలో నాణ్యత లోపం మరియు జ్యాపం చేసిన వారు మరియు సంస్థాన్‌ట్రస్ట్‌కు బకాయిలువున్నవారు ఈ టెండర్‌లో పాల్గొనుటకు అనర్హులు.

కార్యవర్గము

ఓం సాయి　　　　　　　　శ్రీ సాయి　　　　　　　　జయజయ సాయి

# శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్

**(రి.నెం.646/92)**

**దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500 060**

**ఫోన్: 24066566**

www.saisansthan.in

## ఆవు పాల సరఫరా కొరకు టెండర్ దరఖాస్తు.

| ఏజెన్సి యొక్క యజమాని/ ప్రొప్రైటర్ పాస్ పోర్టు సైజు ఫోటో |
|---|

1. సంస్థ పేరు :

2. చిరునామా :

3. GST రిజిస్ట్రేషన్ నెం :
   (కాపీ జతపరచవలెను)
4. ఇన్‌కమ్‌ట్యాక్స్ పాన్ నెం:
   (కాపీ జతపరచవలెను)
5. ధరావత్తు మొత్తం
   రూ.________________
   డి.డి. నెం.___________
   తేది: ________________
   బ్యాంక్ : _________________
   శాఖ : _________________
   చెల్లుబాటు అగు తేది:
6. టెండర్ దారుని యొక్క బ్యాంక్ అకౌంట్ నెంబర్ ____________________________
   అకౌంట్ దారుని పేరు _______________________________________________

**బ్యాంక్ పేరు ___________________________**

**బ్యాంక్ బ్రాంచ్ పేరు ______________________**

**IFSC Code. __________________________**

**(గమనిక: బ్యాంక్ పాస్ బుక్ యొక్క మొదటి పేజి కాపీని జతపరచవలెను)**

**నేను/మేము పైన్ల పేర్కొనబడిన వివరములు సరి అయినవి అని ధృవీకరిస్తూ, ఆవు పాల సరఫరా విషయములో శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ దిల్‌సుఖ్‌నగర్,హైదరాబద్ వారి నియమ నిబంధనలకు లోబడి సరఫరా చేయడానికి వాగ్దానము చేయుచున్నాను.**

తేది: సంతకము

(స్టాంపు వేయవలెను)

పేరు:

హోదా:

చిరునామ:

ఫోన్ నెం:

# మీగడ లేకుండా సరఫరా చేయవలసిన ఆవు పాల వివరములు

**(హమాలి, సరఫరా, రవాణా, ట్యాక్స్లు, మరియు ఇతర ఏదైనా ఖర్చులు మొత్తం కలుపుకొని ఉండాలి).**

| SL. NO. | NAME OF THE ITEM DAIRIES | Quantity | హైదరాబాద్ డైరీ MRP ధరలపైఎక్కువ (+) లేదా తక్కువ ( – ) శాతము |
|---|---|---|---|
| 1 | విజయ డైరీ – ఆవు పాలు | 1లీటర్ ధర | |
| 2 | మధర్ డైరీ – ఆవు పాలు | 1లీటర్ ధర | |
| 3 | హెరిటెజ్ డైరీ – ఆవు పాలు | 1లీటర్ ధర | |
| 4 | సంగం డైరీ – ఆవు పాలు | 1లీటర్ ధర | |
| 5. | జెర్సీ డైరీ – ఆవు పాలు | 1లీటర్ ధర | |
| 6. | ఆవు పాలు | 1లీటర్ ధర | |

Signature of competent authority

with stamp and seal